



సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
బుధవారం 30 ఏప్రిల్ 2025 పేజీలు 14

రజతోత్సవ సభను విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

★కెసిఆర్ సభలో కార్యకర్తలందరికీ భరోసా కలిగింది : సబిత ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 29):వరంగల్ ఎల్కతుర్తి లోని సభను పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ ఒకే నాయకులతో కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో

# ప్రభుత్వం పని చేస్తుంది...



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభు త్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట్ మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో మిగతా 2లో



# భూభారతి చట్టంతో రైతు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): ధరణి పోర్టల్‌లోని కొన్ని కఠినతర నిబంధనల వల్ల రైతుల భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించబడలేకపోగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న భూభారతి చట్టం -2025తో రైతులు ఎదుర్కొంటున్న అనేక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు అన్నారు. ఈ చట్టం ద్వారా వివాదాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు అన్నిరకాల సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబిఏ గార్డెన్‌లో ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ధరణి చట్టంలో ఎదురైన సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి రైతుకు ఆధార్‌కార్డులాగే భూదార్ కార్డు ఇవ్వనుందని, దీనివల్ల భూములకు సంబం ధించిన అన్ని రికార్డులు సులభంగా పొందగలు గుతారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్, సాదా బైనా మాల సమస్యలు, సరిహద్దు వివాదాలు, మ్యూ టేషన్, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతుల సర్వే సమస్యలను పరిష్కరించేందుకు 400మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించనుందని, దీనిద్వారా భూములకు సంబందించిన వివాదాలు సర్వే చేసి మ్యాపులతో పట్టా పాస్ పుస్తకంలో చేర్చుకోవడానికి అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్, గిఫ్ట్‌డీడ్, పార్టిషన్, మ్యూటేషన్, ల్యాండ్ ఎక్స్ఛేంజ్, వా రసత్వం వంటి చిన్న సమస్యలు తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ఓఆర్సీ, ఇనామ్, అసైన్‌మెంట్, సీలింగ్, ల్యాండ్, లోక్‌అదాలత్ తదితర భూ సమస్యలు ఆర్డీవో స్థాయిలో పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, తహశీల్దార్ ముంతాజ్ బేగం, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీడీఓ సుజాత, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బీచ్యా నాయక్, ప్రభాకర్ రెడ్డి, చేగూరి వెంకటేష్, నరేష్ నాయక్, బాల్ రాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది...

**మొదటిపేజీ తరువాయి...** భాగంగా 44.30 కోట్ల వ్యయం తో చేపట్టే వివిధ మౌలిక సదు పాయాలు, అంతర్గత రోడ్ల నిర్మా ణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో ఆయన కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ...

వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.

జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన బీజేఎంసీ అధికారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని కార్పోరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారిణి జీ.వాణి తెలిపారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని మైఖేల్ కాలనీలో పార్కు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా టీపీవో మాట్లాడుతూ.. స్థానికంగా చేపట్టే అక్రమ నిర్మాణాలను సహించేది లేదన్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలను చేపట్టినా తన దృష్టికి తేవాలని చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మాణాలు చేపట్టేవారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు బీ.శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని విని ప్రజలందరూ ఎంతో సంతోషించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎన్ని ఇబ్బందుల గురిచేసిన సభ ఎంతో విజయవంతమైందని అన్నారు. కెసిఆర్ సభలో కార్యకర్తలందరికీ భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ మూడేళ్లు ప్రజల పక్షాన ప్రజల సమస్యల కొరకై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండే విధంగా రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దామని తెలిపారు. మన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలే ప్రజలకు అందుతున్నాయని , ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. మంచి పని చేసే వారికి భగవంతుడు ఎప్పుడూ సహకరిస్తాడని పేర్కొన్నారు. వరంగల్లో రజతోత్సవ సభ జరిగేనాడు చల్లని వాతావరణం ఉందని అన్నారు. మన పార్టీ అని కమిట్మెంట్ తో కార్యకర్తలు పని చేసి సభను సక్సెస్ చేశారని అన్నారు. వాళ్ల పార్టీ వాళ్లే ముఖ్యమంత్రి పేరుని మర్చిపోతున్నారని తెలిపారు. నక్సలైట్ల సమస్యపై కూడా కేసీఆర్ సభలో ప్రస్తావించడంతో ప్రభుత్వంలో కూడా కదలిక వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు ఏమయ్యా అని ప్రశ్నిస్తే కూడా సమాధానాలు చెప్పే స్థితిలో కాంగ్రెస్ సర్కార్లోని మంత్రులు ,నాయకులు లేరనే అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ ,బడంగ్ పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, ముఖ్య కార్యకర్తలు ఓకే నాయకులు యువకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాణించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

- ఎమ్మెల్యే సహకారంతో పెరిగిన ఉత్తీర్ణత
- 90 శాతం పైగా మార్కులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : షాద్‌నగర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు దీటుగా 90 శాతానికి పైగా మార్కులు సాధించారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత రేటు ఈ ఏడాది బాగా పెరిగింది. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది 71.6 శాతం ఉత్తీర్ణత సాదించడంతో పాటుగా 22 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాదించారని కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి 98.60 శాతం మార్కులు సాదించిన మానసతో పాటుగా 96 శాతం మార్కులు సాదించిన ఆయేశా బేగం, 90 శాతానికి పైగా మార్కులు సాదించిన విద్యార్థులైన మూడావత్ నిఖిత, స్వరూప, దివ్య, వైష్ణవి, శృతి, శైలజ, శివాని, భార్గవి, ఆశ, అరవింద్, శివరామకృష్ణ, జితేందర్, ఆనంద్, రామ్ చరణ్, రాణి, ప్రవీణ్, స్వాతి, కావేరి, ప్రియాంక, బిశ్వాల్, స్వామి, అర్జున్‌లను ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, లషోక్, సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాష హజరై విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధి, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఆలోచనతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థిని, విద్యార్థులకు కళాశాలలోనే ఉచితంగా మద్యాహ్న బోజన సదుపాయం ఏర్పాటుచేశారన్నారు. పేద విద్యార్థులు మంచిగా చదువు కోవాలనే ఆకాంక్షతో కళాశాల అభివృద్ది కోసం ఫర్నీచర్, మంచినీటి సౌకర్యం వంటి వసతులను ఎమ్మెల్యే స్వయంగా కల్పించడంతో విద్యార్థుల హాజరు శాతం పెరిగి మంచి ఫలితాలు సాదించారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఎమ్మెల్యే సహకారానికి విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణ, షామిలి, ఉమ, అరుందతి, కిరణ్, శ్రీదేవి, తాప్తి, జ్యోతి, రాజు, ఆయాజ్ అలీ, జ్ఞానేశ్వర్, బాలాశ్రీ, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

బుధవారం 30 ఏప్రిల్ 2025

# భూ భారతిలో అనేక భూ సమస్యలకు పరిష్కారం

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.....

◆ పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్...




మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29).**
అనేక భూ సమస్యలకు పరిష్కారం తహసిల్దార్, జిల్లా కలెక్టర్ పరిధిలోనే అయ్యేవిధంగా భూ భారతిలో నియమ నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల లో భాగంగా మంగళవారం ఆయన పరిగి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై భూ భారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ వల్ల పేద ప్రజలు, రైతులు ఎంతో నష్టయారని, భూ సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు ముఖ్యంగా రైతుల కష్టాలను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ధరణిలో ఎలాంటి నియమ, నిబంధనలు లేవని, అయితే భూ భారతిలో అనేక భూ సమస్యలకు పరిష్కారం తహసిల్దార్, జిల్లా కలెక్టర్ పరిధిలోని తీర్చే విధంగా నియమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. మండలంలో ఉన్న భూ సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో భూ భారతిలో రైతుల భూములను ఆక్రమించుకునే అధికారం ఎవరికి లేదని, అలా లేకుండా శాశ్వతంగా రైతుకు భూదార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని, కేవలం రైతు భూమిని అమ్మినప్పుడు మాత్రమే ఇతరుల పేరుపై వెళు తుందని, అందువల్ల రైతులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. మండలంలో ఉన్న సాదా బైనామా సమస్యలను పకడ్బందీగా పరిష్కరిస్తామని చెప్పారు. భూభారతి పోర్టల్ జూన్ 2 నుండి అమలు లోకి వస్తుందని, భూ భారతిలో రికార్డులను సవరణ చేసే అవకాశం ఉందని, గతంలో ధరణిలో రికార్డులను సవరించేందుకు సీసీఐఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం తహసిల్దార్ తోనే 80% భూ సమస్యలకు పరిష్కార మవుతాయని అన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు.గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసిందని, గత ప్రభుత్వం అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. ఎన్నికల వేళ.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు.రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు లేకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా తాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని ప్రజలకు అందించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. అవగాహనా సదస్సు లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశరామ్ రెడ్డి,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసీల్దార్ ఆనంద రావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సుకు హాజరైన రైతులు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు.....

◆జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి

◆మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ప్రారంభించిన ఎస్పీ



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):**
సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు అదుపులో ఉంటాయని జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల నిఘా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మంగళవారం మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లోని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానంగా ఉంటాయని ఆయన తెలిపారు.ఈ విధానం ద్వారా నిఘా




విభాగాలను ఫొటోస్ ని పరిశీలించడానికి నిఘా నీడలో ఉంటుందని అన్నారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా పట్ల సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. గ్రామాల్లో దొంగతనాలను నివారించడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఒక్క సీసీ కెమెరా ఎంతోమంది పోలీసులతో సమానమని అన్నారు.ఈ సందర్శనలో ఎస్పీ నారాయణరెడ్డి పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రత భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనంతరం స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , మోమిన్ పేట్ సీఐ. జి.వెంకట్,ఎస్ఐ అరవింద్, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ సభ సక్సెస్ తో

# కాంగ్రెస్ పార్టీ లో అలజడి

◆కెసిఆర్ కు అండగా నిలిచిన ప్రజలు

◆బి ఆర్ ఎస్ పార్టీ నేత వెంకట్ రెడ్డి వెల్లడి

**తాండూరు,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):**
భారత రాష్ట్ర సమితి పార్టీ ఇరవై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన సభ సక్సెస్ అయ్యాదని, అందుకు గాను సభకు వచ్చిన వారికి తాండూరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ వెంకట్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.సభ కనివి ని రీతిలో సక్సెస్ కావడం తో కాంగ్రెస్ పార్టీ నేతలో అలజడి ఆందోళన మొదలైంది అని ఆయన అన్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాలమేరకు తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గం లోని పెద్దేముల్, తాండూరు, యాలాల, బషీరాబాద్, కోట్ పల్లీ, మండలాల నుండి వేలాది మందిని తరలించడం జరిగింది అని అన్నారు.సభకు జనం ను వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన జనం పట్టుదలతో కెసిఆర్ ను చూడడానికి అంచనాలకు మించి వెళ్లారు అని పేర్కొన్నారు. ముందు రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దే అని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని అన్నారు, దగా కోరుకాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు నాన అవస్థలుపడుతున్నారు అని అన్నారు.



# నేడు ఉద్యోగ విరమణ చేయనున్న అంజిరెడ్డి



## శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు



గండిపేట, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) : నలభై ఏళ్లుగా పోలీసు విభాగంలోని వివిధ స్థాయిల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి... నేడు ఉద్యోగ (పదవీ) విరమణ చేయనున్న మల్లాది అంజిరెడ్డికి ఆయన బందుమిత్రు లు గుడుపల్లి విమలమ్మ – నర్సింహ్మారెడ్డి దంపతులు, సుమా – శ్రీకాంత్‌రెడ్డి దంప తులు, కాళ్ల రాంచందర్‌రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేజర్‌న్యూస్‌తో మాట్లాడిన అంజిరెడ్డి... తన కెరీర్‌కు సంబంధించిన పలు కీలక ఘట్టాలను పంచుకున్నారు. స్వయం కృషి తో ఎదిగిన తాను మొట్టమొదట 1985 ఫిబ్రవరిలో యూసుఫ్‌గూడ ఫస్ట్ బెటాలియ న్‌లో ఉద్యోగంలో చేరి... 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేసినట్లు తెలిపారు. ఆ తరు వాత 1989లో చేవెళ్లలో విధులు నిర్వహిం చిన అంజిరెడ్డి... 1997లో హెడ్ కానిస్టేబు ల్‌గా పదోన్నతి పొందినట్లు తెలిపారు. ఆ తరువాత వరుసగా పదేళ్ల పాటు వీ.ఐ.పీ సెక్యూరిటీ వింగ్‌లో విధులు నిర్వహించిన తాను 2008 నుంచి ఏడేళ్లపాటు వివిధ (టీఓటీ, సీటీసీ, ఇన్స్పెక్టర్, ఎస్‌పీఎఫ్) స్థాయిల్లో విధులు నిర్వహించడంతో పాటు 2016లో ఏపీపీఏలో, టీజీపీఏలో విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆ తరువాత సుదీర్ఘంగా అకాడమీలోని సివిల్ పోలీసుల కు, ఏఆర్ పోలీసులకు శిక్షన ఇస్తూ... డ్రిక్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ఇప్పటి వరకు 4000 మందికి పైగా డ్రిల్లింగ్ మరి యు యోగా ట్రైనీగా సేవలిందించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బెల్ ఆఫ్ ఆర్మీలో 2020 నుంచి ఇప్పటివరకు అన్ని విభాగాల వారికి యోగా టీచర్‌గా విధులు నిర్వహించానని తెలిపారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడు తూ... సుదీర్ఘకాలం పాటు పోలీసు విభా గంలో సమాజానికి సేవలందించిన అంజి రెడ్డి తన భావి జీవితమంతా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఆనందమయ జీవితాన్ని నుభవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు అంజిరెడ్డికి శుభాభివంద నాలు తెలిపారు.

# సర్కారు దవాఖానాలో ఇష్టారాజ్యం..!

- సమయపాలన పాటించ ని వైనం
- పేద ప్రజలకు తప్పని తిప్పలు
- కేశంపేట పీహెచ్‌సిలో అయోమయం



కేశంపేట మండల కేంద్రంలోని పీహెచ్‌సి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన సర్కారు దవాఖానాలో నిర్లక్ష్యపు నీడలు అలుముకుంటున్నాయి. ఓ వైపు ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం పీహెచ్‌సిలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నా అక్కడి వైద్య, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా అనుకున్న లక్ష్యం నీరుగారిపోతుంది. సర్కారు దవాఖానా అంటేనే పేదల ఆసుపత్రి అని అందరికీ తెలిసిన విషయమే. మరి పేదల కోసం ఏర్పాటుచేసిన అలాంటి దవాఖానాల్లో కొందరి నిర్లక్ష్యం కారణంగా సరైన వైద్యం అందడం లేదనే విమర్శలు వెల్లడవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పీహెచ్‌సి ఇందుకు నిదర్శనంగా మారిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కేశంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది పనితీరు వారి ఇష్టానుసారంగా ఉంటుందనేది ప్రజల ప్రధాన ఆరోపణ. పీహెచ్‌సిలో విదులు నిర్వహించేవారు ఉదయం 9 గంటల నుండి సాయత్రం 4 గంటల వరకు బాద్యతగా తమ పనులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే కేశంపేట మండల కేంద్రంలోని పీహెచ్‌సిలో మాత్రం వైద్యులు, కొంత మంది సిబ్బంది తమకు ఇష్టం వచ్చినపుడు విధులకు హాజరై వెల్లిపోతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పీహెచ్‌సిలో విదులు నిర్వహించేవారు సుదూర ప్రాంతాల నుండి ప్రతి రోజు తమ విదులకు హాజరవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అడిగేవారు ఎవరూ లేకపోవడంతో ఉదయం సమయంలో తాపీగా 11 గంటల వరకు విధులకు హాజరై మధ్యాహ్నం 3 గంటల లోపే తిరిగి వెల్లిపోతున్నారని చెబుతున్నారు. ఏదో ఒక్కరోజు ఇలా జరిగింది అనుకుంటే పొరపాటేనని ప్రతినిత్యం ఇదే పంతా కొనసాగిస్తున్నారని వాపోతున్నారు. మద్యాహ్నం 3 గంటల తరువాత పీహెచ్‌సికి వెల్లి చూస్తే కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే దర్శనమిస్తారని, సంబందించిన వైద్యులు, సిబ్బంది కుర్చీలు ఖాళీగా కనిపిస్తాయంటున్నారు. ఈ నేపద్యంలో సాయత్రం వేళల్లో పీహెచ్‌సికి వచ్చే వారి సంఖ్య కూడా పూర్తిగా తగ్గిపోయిందంటున్నారు. ఎవరైనా వచ్చి ఇదేంటని ప్రశ్నిస్తే ఇప్పుడే ఉన్నతాధికారుల సమావేశాలకు వెల్లడం జరిగిందని అక్కడ ఉన్న వారు సమాదానం ఇవ్వడం పరిపాటిగా మారిందని స్థానికులు వాపోతున్నారు.





నాలుగు గంటలకు ముందే కనిపిస్తున్న తాశాలు, ఖాళీ కుర్చీలు

## ప్రతి రోజు ఇదే తంతు....బయో మెట్రిక్ పెట్టాలి



బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శివాజి

కేశంపేట పీహెచ్‌సిలో వైద్యులు, సిబ్బంది పనితీరు వారి ఇష్టాను సారంగా ఉంటుందని మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజి ఆరోపించారు. ఉదయం తీరిగ్గా విధులకు హాజరై మద్యాహ్నం రెండు దాటితే చాలు వైద్యులు, సిబ్బంది ఇంటిబాట పడుతున్నారని తెలిపారు. వైద్యుల, సిబ్బంది పనితీరు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు. కేశంపేట మండల పీహెచ్‌సిలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తేకాని వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించరని జిల్లా వైద్య అధికారి స్పందించి పీహెచ్‌సి లో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటుచేయడం ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుంద న్నారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 29 ) : షాబాద్ మండలంలోని పోలారం తండాలో మాజీ ఎంపిటిసి సభ్యులు వర్త్య మానెమ్మ లక్ష్మణ్ దంపతులు నిర్వహించిన శ్రీకృష్ణ 21వ వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి వారితోపాటు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ,తిమ్మారెడ్డిగూడమాజీ సర్పంచ్ బేగారి ఆంజనేయులు నాయకులు సుభాష్ రెడ్డి ,చేవెళ్ల స్వామి, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, దయాకర్, సూర్య, రఫిక్, బాల్య నాయక్, కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 29): నాగోల్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు విచ్చేసిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిభ్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ,జక్కిడి శివ చరణ్ రెడ్డిలకు మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు గౌల్లూరి, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు శుభాని యాదవ్ , సిరిగిరి పురం శీను నవీన్ శ్రీనివాస్ ఏర్పుల గణేష్ ,షరీఫ్, అన్వర్, రాకేష్ ,గుత్తి శ్రీను ఎన్ఎస్‌యు నాయకులు రంజిత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్ద పీట

– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): రాజేంద్రనగర్ నియోజకవ ర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చే స్తు న్నా వ ు ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఖానాపూర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చించి ఎప్పటికప్పుడు నిధులు రప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్‌యాదవ్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మెన్ వేణుగౌడ్, పాక్స్ చైర్మెన్ తోలుకట్ట కృష్ణ, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ మన్నె గండయ్య ముదిరాజ్, మాజీ సర్పంచులు రామేశ్వరం నర్సింహ్మా, మేకల ప్రవీణ్, అశోక్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, మాజీ కౌన్సిలర్లు పత్తి ప్రవీణ్, నరేష్, దుర్గేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, ఉష, డైరెక్టర్ ఓం ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్ మాచర్ల రాజు, డైరెక్టర్లు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టం ద్వారా అర్హులైన

# ప్రతి రైతుకు న్యాయం

- భూభారతి చట్టం.. రైతులకు చుట్టం
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రతి ఒక్క రైతుకు భూ ఆధార్
- పట్టాదార్ కాలంతోపాటు కాస్తు కాలం ఏర్పాటు
- కుల్కచర్లలో భూ భారతి పై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**

రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చున్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. మే నెలలో జిల్లాలోని ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని భూ సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. భూ భారతి పై ఎవరు కూడా అపోహలు నమ్మవద్దని రైతుల భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, తహసిల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, రామచంద్రయ్య, ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ మండల నాయకులు సత్యనారాయణ, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

### గోనూర్ లో వరి ధాన్యం కొనుగోలు

# కేంద్రం ప్రారంభం

- సన్నా రకం వరి పండించిన రైతులకు 500 బోనస్
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్
- తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డీ

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లె పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బొనస్ ఇస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి రైతులకు సూచించారు.మంగళవారం తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సేద తీరెందుకు నీడ నీరు ఏర్పాట్లు చేయాలన్నారు.తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని సూచించారు. సన్న వడ్ల బియ్యాన్ని పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని,తాండూరు అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జె.నాగప్ప,



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
- టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**

స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల ఇన్చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ సమక్షంలో నూతన మండల ప్రధాన కార్యదర్శి, మండల ఉపాధ్యక్షుడు, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాటంపల్లి అంజలయ్య, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, దిశా కమిటీ మెంబర్ జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మాజీ మండల అధ్యక్షుడు సూర్యకాంత్,బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం నూతన కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ సహకార బ్యాంక్ సేవల సద్వినియోగం చేసుకోవాలి

- పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- జిల్లా ఆడిటర్ అజ్మత్ పాషా
- అంతర్జాతీయ సహకార బ్యాంక్ అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పిఎసిఎస్ సభ్యులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**

వ్యవసాయ సహకార బ్యాంక్ సేవలు రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, జిల్లా ఆడిటర్ అజ్మత్ పాషా పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 2025 అంతర్జాతీయ సహకార అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికి సహకార బ్యాంక్ ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత, వ్యాపార, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందిస్తూ వారి అభివృద్ధికి ఎంతో సహాయ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, పిఎసిఎస్ సీఈఓ బక్క రెడ్డి, సంఘ డైరెక్టర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) ఆమనగల్లు కోర్టు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆహ్వానం మేరకు అసోసియేషన్ కార్యాలయాన్ని పొల్యూషన్ బోర్డు సభ్యుడు బాలాజీ సింగ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనను పూలమాలలు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమనగల్లు లో సబ్ కోర్టు ఏర్పాటు, నూతన కోర్టు భవన నిర్మాణానికి స్థల సేకరణ, కోర్టు అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యాది లాల్ ను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, లక్ష్మణ శర్మ, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, న్యాయవాదులు గణేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, శేఖర్, దేవేందర్, శ్రీనివాస్, నరేందర్, శిరీష్, మహేష్, శివ, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలాన్ని భూభారతిలో పొందుపరచాలి

## – సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): తెలంగాణ ప్రభుత్వం అమలుచేయనున్న భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలవ్యవధిని పొందుపరచాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు,కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం ఎంబీఏ గార్డెన్ లో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరయ్యారు. భూభారతి చట్టంపై అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిలకు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లతో కలిసి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలో గ్రామాల వారీగా ఉన్న చెరువులు, కుంటల యొక్క వివరాలు, వాస్తవిక చెరువుల నక్షలు, ప్రభుత్వ,అసైన్డ్ భూముల యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని కోరారు. ఈ వివరాలను పొందుపరచడంతో గ్రామాలలో భూతగాదాలు అరికట్టవచ్చని అన్నారు. అదేవిధంగా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల యొక్క పరిష్కార సమయాన్ని కూడా అందులో పొందుపరచాలని కోరారు. రెవిన్యూ అధికార వికేంద్రీకరణ జరిగినా సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని కలెక్టరుకు వివరించినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. భూసమస్యల పరిష్కారానికి జీవో నెంబర్ 29 లో పొందుపరిచిన సమర్ధ అధికారంతో పాటుగా నిర్ణీత కాలవ్యవదిని పొందుపరచాలని కోరినట్లు తెలిపారు.బీదర్ నుండి మహేశ్వరం వరకు నిర్మిస్తున్న నూతన 765 ఐగ హై టెన్షన్ నిర్మాణంతో నష్టపోతున్న రైతులకు ప్రస్తుతం నిర్ణయించిన పరిహారాన్ని పెంచాలని బాధిత రైతులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సనుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల నష్టపరిహారాన్ని పెంచేందుకు హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేసిఆర్‌ను విమర్శించే హక్కు లేదు

## - నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉంది - మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:29): చౌదరి గూడెం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాఫిజ్ మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను విమర్శించే అర్హత విరికి లేదని ఆయనస్పష్టం చేశారు. మొన్న జరిగిన వరంగల్ సభ ను విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ కి కళ్ళు మండుతున్నాయి అని ఆయన అన్నారు. ఓర్వలేకనే అటు మంత్రులు ఇటు గ్రామ. మండల నాయకులకు బయం పుట్టుకొచ్చింది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు భయపడుతున్నారని హాఫిజ్ తెలిపారు. 14. సంవత్సరాలు కష్టపడి సాధించిన రాష్ట్రాన్ని కే సి ఆర్ సాధించారని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పాలనలో ఎన్నో పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు. పదేళ్ల పాలన లో అభివృధి పనులు జరిగాయి. అయితే అప్పులు కావొచ్చు కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15. నెలల్లోనే గత ప్రభుత్వం కంటే నలుగంతల అప్పు చేసి న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని హాఫిజ్ పేర్కొన్నారు. ముందు మీరిచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ బంగారు రాములు. సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబూరావు. మండల యువత అధ్యక్షుడు ధీమా గణేశ్. మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు. కొనేరు నర్సింగ్ రావు. బాసు నర్సింలు. హెూటల్ హజ్మిరి. ఇస్మాయిల్. రాజు. సురేశ్. వర్కల శివరాజ్. మాల మల్లేష్. రాంచరణ్. సద్దాం. సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల అపూర్వ సమ్మేళనం




కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...అపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు మండలం నేదునూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2009–10సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా తాము చదువుకున్న నేదునూరు పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే రోడ్డు పనుల ఆలస్యం

## –రాష్ట్ర యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) ః హైదరాబాద్–బీజాపూర్ విస్తరణ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వాల నిర్లక్ష్యం వలనే రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదని మండిపడ్డారు. నేషనల్ హైవే అధికారులు ఆర్అండ్‌బి శాఖ అధికారులు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే రోడ్డు పనులు జరుగుతున్నాయని అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నేషనల్ హైవే అధికారులు ,ఆర్అండ్‌బీ అధికారులు ఎన్‌జీటీ కోర్టుకు తప్పుడు నివేధిక పంపించడంతో గత నెలలో ఎన్‌జీటీ కోర్డు రోడ్డు విస్తరణ పనులు నిల్పివేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. అసెంబ్లీలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి హైదరాబాద్–బీజాపూర్ రోడ్డు విస్తరణపై అడిగిన ప్రశ్నకు రాష్ట్ర అర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, కోర్టు తీర్పు అయిపోయిందని ప్రజలను నమ్మించే విధంగా తప్పుడు ప్రచారం చేశారని గుర్తు చేశారు. హైవే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసే బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డి తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రాజెక్టు పనులు మళ్లి మొదటికి వచ్చిందన్నారు. రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డాడు. రోడ్డు విస్తరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే తొందరలోనే చేవెళ్ల ప్రాంతం నుంచి ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు మాధవ్‌గౌడ్, తులసీరాజు, ఎల్లయ్య, విగ్నేష్‌గౌడ్, వై.కృష్ణ, కావలి వెంకటేశ్, తోట చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్.వెంకటేశ్, శేరి రాజు, రాంప్రసాద్, అబ్దుల్‌ఘనీ, వెంకటేశ్, మాణిక్యరెడ్డి, నరేందర్‌గౌడ్ ఉన్నారు.

# శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30) శ్రీ మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని శంకర్పల్లి పట్టణ వీరశైవ సమాజం అధ్యక్షులు సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని బసవేశ్వర విగ్రహం వద్ద వీరశైవ సమాజం ఆధ్వర్యంలో జరిగే 892 వ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. మహాత్మ బసవేశ్వరుడు చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన తెలిపారు.

# ఘనంగా బెల్లి లలిత జయంతి

## ★ యాదవ సంఘం ఆధ్వర్యంలో జయంతి

## ★ ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్




మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) : మండల కేంద్రంలో మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో బెల్లి లలిత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ విచ్చేసి బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి, తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతపై దశాబ్దాల క్రితమే ఆమె పోరుబాట పట్టిందని కొనియాడారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన ఆట, పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్యం చేసిందని , ఆమె సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గజ్జి ఐలయ్య యాదవ్, వట్టి యాదయ్య, బూరుగు ఐలేష్ యాదవ్, పొలమోని మల్లేష్ యాదవ్, ఆవుల ప్రశాంత్ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, కొట్టం సత్యం, మంథని శివ, దోమ మధు, పుట్ట చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతు సమస్యలకు పరిష్కారం

## ◆అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్న అడిషనల్ కలెక్టర్

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 ):**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూభారతి ఆర్వోఆర్ చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని అంటూ మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆవరణలో భూభారతి అవగాహన సదస్సులో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ...నూతన చట్టంలో క్షేత్ర స్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు,మ్యూటేషన్లు చేయనున్నట్లు తెలిపారు.ధరణిలో పరిష్కారం కాని సాదాబైనామా దరఖాస్తులు నూతన చట్టంతో పరిష్కారమవుతాయన్నారు. రైతుల భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరుగకుంటే ఆర్డీవో వద్దకు,అక్కడ సంతృప్తి చేందకుంటే భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పిల్ చేసుకోవచని తెలిపారు.ధరణిలో ఉన్న అనేక మ్యాడ్యుల్స్‌తో రైతులు ఇబ్బంది పడ్డారని,నూతన చట్టం ప్రకారం భూమి సవరణ కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లో సమస్య పరిష్కారిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,తహసిల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం, డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, సలీమ్,దామోదర్ రెడ్డి,రాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మొక్కలే మనిషికి జీవనాదారాలు

## ◆ కీసరలో మొక్కలను నాటిన హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు కీసర మాజీ సర్పంచ్ మాదురి



**కీసర,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 29):**
మారుతున్న వాతావరణంలో మొక్కల పెంపకం ఎంతో అవసరమని హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు, కీసర మాజీ సర్పంచ్ మాదురి పేర్కొన్నారు. మంగళవారం ఆమె పుట్టినరోజు పురస్కరించుకుని కీసర రామాలయం వద్ద మహిళలతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాయకపు మాధురి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా తాను బాధ్యతతో రాములవారి సన్నిధిలో మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే సంస్కృతి అలవరచు కోవాలి సూచించారు. మనిషికి స్వచ్ఛమైన వాతావరణం ఆక్సీజన్ కావాలంటే ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటలన్నారు. దాంతో కాలుష్య రహిత వాతావరణంను తయారుచేసుకోవచు కావున అందరు బాధ్యతతో మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. తనపై నమ్మకంతో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ హరితసేన లో అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుంటోళ్ల మహేశ్వరి, భావిత, స్నేహ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ సంపత్ కుమార్ .....

**తాండూరు,మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):**

## ◆సహాయం చేయడం లో ముందుంటున్న డాక్టర్ సంపత్



తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటున్నారు.తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గం లో ఎక్కడ ఎవరు మృతి చెందిన వారి కుటుంబానికి వెను వెంటనే మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన రామప్ప మృతి చెందడం తో, ఆ విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ వెంటనే అంత్యక్రియలనిమిత్తం గ్రామ పెద్దల ద్వారా మూడు వేల రూపాయలు అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ కు ధన్యవాదములు తెలిపారు.

# నేడు బసవేశ్వర స్వామి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ◆వీరశైవ సంఘం మండల అధ్యక్షుడు చంద్రయ్య

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**
నేడు జగద్గురు బసవేశ్వర స్వామి 892వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని వీరశైవ సంఘం మండల అధ్యక్షుడు చంద్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు ఉదయం మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎంపీడీవో కార్యాలయంలో బసవేశ్వరుని చిత్రపటానికి ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు నిర్వహించి బసవేశ్వరుని జయంతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల వీరశైవ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజంతం చేయాలని ఆయన కోరారు.



# చిన్నారి వశిష్ఠ చికిత్స కోసం అండగా నిలిచిన ఆర్ బి ఓ ఎల్ ఉద్యోగులు ......

**తాండూరు,మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):**

◆సీఈ ఓ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో లక్ష రూపాయలు ఇచ్చిన ఉద్యోగులు

◆ధన్యవాదలు చెప్పిన బుయ్యని



చిన్నారి వశిష్ఠ చికిత్స కోసం తాండూరు నియోజకవర్గం, యాలాల మండలం లోని ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ లో ఉద్యోగాలు చేసి ఉద్యోగస్తులు అండగా నిలిచారు.ఈ మేరకు మంగళవారం నాడు వారందరు కలిసి ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ సీ ఈ ఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఒక్క లక్ష రూపాయలు అంద జేశారు.అరుదైన కాలేయ వ్యాధితో పది నెలల చిన్నారి వశిష్ఠ అస్పత్రి లో ఉన్న విషయం తెలిసిందే.శ్రీనివాస్ రెడ్డి పిలుపుతో ఇప్పటికే తాండూరు కు చెందిన చాలా మంది ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్బంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్యాక్టరికీ చెందిన ఉద్యోగులు ఎంతో మంచి మనసుతో చిన్నారి వశిష్ఠ చికిత్స కోసం డబ్బులు ఇవ్వడానికి ముందుకు రావడంఅభినందనీయం అని అన్నారు. వారిని అభినందించారు. అలాగే తాండూరు మండలం అంతారాం గ్రామానికి చెందిన ఏడు నెలల చిన్నారి మేటబోలిక్ డిసర్డర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఉన్న విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు యాభై వేల రూపాయల చెక్ ను అందజేశారు. పేద ప్రజల కోసం అండగా ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి ని పలువురు అభినందించారు.

# కొడంగల్ బార్ లైసెన్స్ దక్కించుకున్న సురేష్ నాయక్....

## ◆జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**వికారాబాద్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):**
కొడంగల్ బార్ లైసెన్స్ టెండర్ కు గాను 9 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియను నిర్వహించడం జరిగింది. కొడంగల్ బార్ లైసెన్స్ ను సురేష్ నాయక్ దక్కించుకోవడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.ల

# అనాధ పిల్లలు 1098కు కాల్ చేయండి...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 29):**



జిల్లాలో ఎవరైనా 7 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల అనాధ పిల్లలు, ఇప్పటి వరకు హాస్టల్లో చదివి ఇపుడు వేసవి సెలవుల్లో వారి బంధువుల దగ్గర వుండటానికి ఇబ్బంది పడినచో వారు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేస్తే వారికి బాల సదన్ లో మరియు ఇతర చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్స్ లో వుంచి తగిన భోజన మరియు వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఏవేని వివరాలకు కోసం వెంకటేశం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్, శ్రీకాంత్ డిసిపిఓ, కాంత రావు బి ర్ బి కోఆర్డినేటర్ మరియు జయసుధ, జిల్లా సంక్షేమ అధికారినిలను సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు.

## కులాల పేరుతో విడిపోయిన హిందువులందరూ

# సంఘటితం కావాలి

◆ ఓట్ల కోసం హిందువులను కులాలుగా విడగొట్టిండ్రు

◆ సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైంది మేలుకోండి హిందువులారా...

◆ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శంకర్ స్వామీజీ



కులం మతం వీడి హిందువులంతా సంఘటితం కావాలని మాట్లాడుతున్న శ్రీ శంకర్ స్వామీజీ

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 ):** కులాల పేరుతో కొంతమంది స్వార్థ రాజకీయ ల కోసం హిందువులను విడగొట్టి పాలిస్తున్నారు. స్వార్థ రాజకీయాల ముసుగులో కులాల పేరుతో విడిపోయిన ప్రతి హిందూ బంధువులందరూ సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఓ హిందూ బంధువ మేలుకో.. కళ్ళు తెరువు లేదంటే రానున్న రోజుల్లో జీవన విధానం కష్టతరం కావడం ఖాయమని రాష్ట్ర సాధువు పరిషత్ అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ అన్నారు. మంగళవారం విశ్వవిందు పరిషత్ సామాజిక సమరసత అభ్యన్ లో భాగంగా కోటిపల్లి మండలంలోని బుగ్గాపూర్ నుండి కోటపల్లి మీదుగా రామాపూర్ గ్రామాలలో సమరసాత్ యాత్ర జరిగింది. సమరసాత్ యాత్రకు ఈ గ్రామాలలో యువకులు మహిళలు చిన్నారులు అభిమానులు భారీగా స్వాగతం పలికి పాల్గొన్నారు. ఈ యాత్రలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో శ్రీ శంకర్ స్వామీజీ మాట్లాడుతూ... కులం మతం ను మరిచి మనమంతా హిందువుల మని భావించాలని, లేదంటే మనకున్న సంగటితాన్ని పలు రాజకీయ సన్యాసులు మన బలాన్ని వాడుకొని విడగొట్టి పాలిస్తారని, ఈ పాలన ముమ్ముందు మనకు కంఠంపైకి వచ్చేదాకా తెలవదని అందరూ గుర్తించి, కులం మతం ముసుగును వదిలి హిందూమనే సంఘటితాన్ని చాటేందుకు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదివరకు బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో హిందువులపై అత్యాచారాలు హత్యలు జరిగిన ఘోరాలు మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అంతే కాకుండా గత ఐదు రోజుల క్రితం జమ్మూకాశ్మీరుని పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు హిందువులను మరి ఐడి కార్డులనుచూచి, కురాన్ చదివించి పిట్టలను కాల్చినట్టు కాల్చారని ఇదంతా మన ఐక్యత లేకపోవడం వల్లనే జరిగిందని, ఒకవేళ హిందువులంతా సంఘటితమై మన రక్తం మరిగితే అక్కడ ఏం జరిగేదో ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఈరోజు ఏదో ఒక కులం వాడిపై గొడవ జరుగుతే మన వేరే కులం అనే ముసుగులో చూసి చూడనట్లు వెళ్లిపోతాం, ముస్లింలలో కూడా కులాలు చాలా ఉన్న ముస్లిం అనే ఒక పదముకు కులాలను పక్కనపెట్టి ఏకతాటిగా ఎదుర్కొనే శక్తి వాళ్ళకు ఉంది మరి వాళ్లకు ఉన్నది ఏంటి మనకు లేనిది ఏంటి? మనం ఏ ముసుగులో కొట్టుమిట్టాడుతున్నామో ఒకసారి చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటన యావత్ దేశ ప్రజల మనసు కలిసి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచెడు అమ్మ భవాని ఆశ్రమ పీఠాధిపతి పూజ్య శ్రీ శాంతానంద స్వామీజీ, గీత ఆశ్రమం తిమ్మాయపల్లి పూజ శ్రీ విశ్వత్మానంద గిరి స్వామీజీ, భద్రాచలం మాన్యశ్రీ ధనుంజయ, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత ప్రముఖ్ మాన్యశ్రీ రామ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ సత్సంగ తెలంగాణ ప్రాంత సహ ప్రముఖ్ బిక్షమయ్య, సామాజిక సమరసిక రాష్ట్ర సహప్రముఖ పాండురంగారెడ్డి విశ్వహిందూ పరిషత్ ఏకల విద్యాలయ ప్రముఖ్, కందూరి శివకుమార్, పతంగి పాండు, తలారి రాజు, కిరణ్ సెట్, నరసింహులు, శివానందం,మరియు ఆయా గ్రామాల అభిమానులు, హిందూ బంధువులు ఉన్నారు.



కొట్ పల్లిలో ర్యాలీగా వస్తున్న హిందూ బంధువులు

## కీసరగుట్టలో యువజన కాంగ్రెస్ నేతల దర్శనం

◆ఆధ్యాత్మిక మార్గం యువతను నిజాయితీకి నడిపిస్తుంది:

◆ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను



**కీసర,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 29):** కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారిని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను మంగళవారం పుణ్యదినాన్ని పురస్కరించుకుని దర్శించుకున్నారు. ఆయనతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు జక్కిరి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తటాకం అభిలాష్ శర్మ సమన్వయం చేశారు.ఆలయానికి చేరుకున్న నేతలకు వేద పండితులు వేదమంత్రాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆశీర్వచనాలు అందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉదయ్ భాను మాట్లాడుతూ "ఆధ్యాత్మికత యువతలో నిజాయితీ, నిబద్ధతను పెంపొందిస్తుంది. చైతన్యవంతమైన యువత సమాజాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దగలదు. అలాంటి మార్పు కోసం యువజన కాంగ్రెస్ కృషి చేస్తోంది," అని తెలిపారు.యువ నాయకులకు పార్టీ విధానాలపై స్పష్టతతో పని చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలపై పోరాటాలు చేయాలి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి, సీనియర్ నేతల అనుభవం నుంచి నేర్చుకోవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీసర గ్రామ మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి, మండల అధ్యక్షుడు వినోద్, మేడ్చల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి వెంకట్ చారి, మండల యువజన నేతలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి....

**శామీర్ పేట మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**



గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.... మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తాండకు చెందిన ధీరవత్ దేవా (35) ఐదేళ్ల క్రితం మమతాతో వివాహం జరిగింది. వృత్తిరీత్యా ప్లంబర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 27వ తేదీన ఉదయం దేవా ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం వెతకగా, అంగన్వాడి కేంద్రం ఎదుట రోడ్డు పక్కన తలకు రక్త గాయాలతో పడి ఉన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 లో ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం.....

◆మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)**



చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం తూము కుంట మున్సిపాలిటీ కి చెందిన భానాల రాజేశ్వరి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.33 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మంటలు అంటుకున్న ఈతచెట్టు



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ ఏప్రిల్ 29:-** ఈతచెట్టు పై పిడుగు పడి చెట్టు అంటుకున్న సంఘటన తాండూర్ మండలం కొత్లాపూర్ లో చోటు చేసుకుందిదఈత చెట్టు పై పిడుగు పడి చెట్టు అంటుకున్న సంఘటన తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. అప్పటివరకు వాతావరణ మామూలుగా ఉన్నప్పటికీ మంగళవారం సాయంత్రం 4 గంటల తర్వాత ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన గాలి మొదలైంది. అప్పుడే భారీ శబ్దంతో తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ సమీపంలోని మౌలాలి బావి దగ్గర ఉన్న ఒక ఈత చెట్టు పై పిడుగు పడి వెంటనే మంటలు చెలరేగాయి.అది గమనించిన స్థానికులు ఆ దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో చూసిన ప్రతి ఒకరు గండం తప్పింది అంటూ ఊపిరి పిలుచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని ఉరుములు మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద ఉండరాదని సూచించారు.

### బిఆర్ఎస్ పార్టీ సభ సక్సెస్ తో కాంగ్రెస్ పార్టీ నేతల్లో

# గుబులు మొదలైంది

- వరంగల్ సభకు లక్షలాది మంది జనం
- కోట్లాడి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్
- దేశం మొత్తం కెసిఆర్ వైపు చూస్తుంది
- దగా కోరుపాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు
- తాండూరు బి ఆర్ ఎస్ పార్టీ నేతల వెల్లడి




మీడియా సమావేశం లో పాల్గొన్ననేతలు....

**తాండూరు, మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఇరవై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లా ఎల్కతూర్తి లో నిర్వహించిన సభ ఫూల్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నేతల గుండెల్లో గుబులు మొదలైంది అని తాండూరు నియోజకవర్గం కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు వెల్లడించారు. ఈ మేరకు తాండూరు టౌన్ లోని తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో మంగళవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో జిల్లా లైబ్రే రీ మాజీ చెర్మన్ రాజుగౌడ్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు, తాండూరు టౌన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఆయా మండలాల అధ్యక్షులైన శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, సలీం, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ....బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆధ్వర్యంలో జరిగిన సభ సక్సెస్ జరిగింది అని, ఈ సభకు లక్షలా ది మంది వచ్చారు అని, సభలో లక్ష లాది మంది ఉండగా అదే స్థాయిలో రోడ్ల పైన కూడా నిల్చి ఉన్నారు అని పేర్కొన్నారు. సభకు ఇబ్బందులు కలిగించడానికి దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నెన్నో ఇబ్బందులు కలిగించిన వాటిని అధిగమించి జనం సభ కు చేరుకున్నారు అని అన్నారు. కెసిఆర్ ను చూసేందుకు జనం ఎగబడి వచ్చారు అని అన్నారు. పర్సంటేజీల మంత్రులుగా పేరున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కలు, ఏదేదో విమర్శలు చేయడం విడ్డురంగా ఉంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మా లాంటి సభ లు పెడితే సగం మంది కూడా రారు అని పేర్కొన్నారు. ఏడాదిన్నారా లోపే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం వచ్చింది అని అన్నారు. మంత్రులకు వారి వారి శాఖ లో ఏమి జరుగుతుందో తెలియదు అని, బి ఆర్ ఎస్ పార్టీ సభ గురించి వారికి అవసరమా అని రాజు గౌడ్ ప్రశ్నించారు. మున్ముందు రాష్టంలోని 119 నియోజకవర్గా లలో సభ లు ఏర్పాటు కు పార్టీ సిద్ధంగా ఉంది అని అన్నారు. పెద్దేముల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాలతో సభ కు పెద్ద ఎత్తున జనంను తరలించినట్లు చెప్పారు. తమ స్వార్థం కోసం నిత్యం పార్టీలు మార్చే మంబాపూర్ గ్రామానికి చెందిన ఒక్క కాంగ్రెస్ పార్టీ నేత పెద్దేముల్ మండలం నుండి జనం వెళ్ళలేరు అని అనడం ఆయన మూర?త్వం అని, గతం లో రోహిత్ రెడ్డి దగ్గర చెంచా గిరి చేసి ఇప్పుడు మాట్లాడం ఏమిటీ అని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. యాలాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న వ్యతిరేకం తో సభకు జనం విపరీతంగా వచ్చారు అని అన్నారు. తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సభ కు వెళ్లకుండా దగా కోరు సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు అని పేర్కొన్నారు. రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దే అని రెడ్డి వెల్లడించారు. తాండూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ ...తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు అని, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఖతం అయ్యాది అని సలీం అన్నారు. ఈ సమావేశం లో పెద్దేముల్ మండలం మంచాన్ పల్లీ గ్రామానికి చెందిన నేత రవి నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

---

### ఓరుగల్లు లో జరిగిన

### రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్...

- తాండూరు సెగ్మెంట్ నుండి అధికంగా తరలి వెళ్లారు
- అంచనాలకు మించి జనం వెళ్లారు
- బి ఆర్ ఎస్ పార్టీ నేత నర్సిములు వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):** ఓరుగల్లు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ ఇరవై ఐదు వసంతల సభ కు తాండూరు నియోజకవర్గం నుండి పది వేల మందికి పైగా తరలి వెళ్లారు అని తాండూరు టౌన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత పట్లోళ్ల నర్సిములు మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో జనం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు అని అన్నారు. అధికారంలో లేకున్నా అంచనాలకు మించి ప్రజలు తరలి వెళ్లారు అని చెప్పారు. జనం ను చూసి గుండెలు బద్దలైన కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారు అని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వచ్చిన వ్యతిరేకం తోనే జనం స్వచ్ఛందంగా వెళ్లారు అని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారు అని అన్నారు. నాడు రామరాజ్యం, నేడు రాక్షస రాజ్యం అంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి వరంగల్ నుండే పతనం ప్రారంభం అవుతుంది అని చెప్పారు. దేశం మొత్తం కెసిఆర్ కోసం ఎదురు చూస్తుంది అని, నెక్స్ట్ అధికారం లోకి బి ఆర్ ఎస్ పార్టీ రానున్నట్లు వెల్లడించారు, మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రజ సమస్య ల సాధన కోసం పోరాటం చేస్తాం అని, లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖతం కానున్నట్లు పట్లో ళ్ల నర్సిములు పేర్కొన్నారు.

### విబిఐటి ప్రతిష్టను దెబ్బతీసేందుకే కుట్ర:

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 29):** విబిఐటి ప్రతిష్టను దెబ్బతీసేందుకే కొందరు ప్రైవేట్ వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొట్టి ఆందోళన చేయించారని ప్రిన్సిపాల్ పివీఎస్ శ్రీనివాస్ వాపోయారు. విబిఐటి కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల ప్రైవేటు ఫోటోలు, వీడియోలు వార్డెన్ తీశారని నిరాధారమైన ఆరోపణలతో విద్యార్థినీ, విద్యార్థులతో ఆందోళన చేయించడం తగదన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన తమ కళాశాల ప్రతిష్టను అప్రతిష్ట పాలుచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర మహిళా కమిషన్ ప్రతి నిధులు విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి సంఘటన జరగలేదని తేల్చా రని శ్రీనివాస్ తెలిపారు.



---

# ఇందిరమ్మ ఇళ్లపై ఖచ్చితమైన పరిశీలన జరపండి

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- గిర్మాపూర్, మేడ్చల్ గ్రామాల్లో ఇండ్ల ధృవీకరణపై అధికారులకు ఆదేశాలు



ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన లో అదనపు కలెక్టర్ రాధికా గుప్త



డంపింగ్ యార్డ్ నిర్వహణపై సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్త

**_మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 29):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అర్హుల ఎంపిక ప్రక్రియను నిష్పక్షపాతంగా, సక్రమంగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె గిర్మాపూర్, మేడ్చల్ గ్రామాల్లో ఇళ్ల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ధృవీకరణ అంశాల జాబితాను ప్రతి ఒక్క అధికారుడు జాగ్రత్తగా పరిశీలించాలి. ఒక్క అభ్యర్థిపై కూడా తప్పుడు సమాచారం ఆధారంగా అర్హత కేటాయింపు జరగకూడదు,” అని స్పష్టం చేశారు.

**డంపింగ్ యార్డ్ పరిస్థితిని సమీక్ష**

ఆ తర్వాత అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గాగిల్లాపూర్ తండాలోని రాంకీ డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలో వెలువడే చెత్తను ప్రాసెసింగ్ చేయాలంటూ సంబంధిత శాఖలకు తగు సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కేసీఆర్‌కు విలన్ అయిందా

**▶▶ 10 ఏండ్లలో తెలంగాణను అప్పుల కుప్ప చేశారు**

**▶▶ బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 29): భాతర దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకా మాజీ సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ విలన్ అయిందా అని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకుడు డిల్లీ శ్రీధర్‌లు ప్రశ్నించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కారణంగా నియోజకవర్గం ఇంచార్జి కెఎల్ఆర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని లేమూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో మీరు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని, కుర్చీ కోసం 12 వందల మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకుంటే అది వచ్చిందని, 10 పాలనలో ఏనాడైన ఉద్యమ కారులను గుర్తించావా అని అడిగారు. ఫాం హౌజ్‌లో ఉండి అంసెంబ్లీకి రాని నాయకుడు కేసీఆర్ అని, ఆయన కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ మాటలతోనే గారడి చేస్తారని హెద్దేవా చేశారు. ఆనాడు సీఎల్‌పీ లీడర్‌గా దళిత నాయకుడు ఉంటే ఓర్వలేక ప్రతిపక్షం లేకుండా చేశారన్నారు. ఏడాదిన్నర సీఎం రేవంత్‌రెడి పాలనలో రైతు ఋణమాఫీ,200 యూనీట్లు ఉచిత విద్యుత్, రైతు కూలీలకు రైతు భరోసా, గ్యాస్ సబ్సిడి, సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాల భర్తీ అని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టి అసెంబ్లీ ప్రవేశపెట్టామని, ప్రభుత్వ ఉద్యోగులకు 1 నుండి 5 వ తేది లోపు జీతాలు చెల్లిస్తున్నారని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. అర్హులైన ప్రతి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మంచాల భాస్కర్, ఎండి రహీమ్, గుల్వి దేవేందర్, మంచాల లక్ష్మయ్య, కాషంశెట్టి కిషన్, గుల్వి రమేష్, గంగెరి గణేష్, మంచాల రవి, కొత్త మైసయ్య, యాదగిరిరెడ్డి, నిమ్మరాజుల వెంకటేష్, సాయికిరణ్, రాజభూషణం, బలవంత్, రాములు, రాజు, మహిపాల్ పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూతనిచ్చిన మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 29): మండలంలోని కటకపల్లిలో గ్రామానికి చెందిన గుండ్రపల్లి రామస్వామి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బుడ్డోళ్ల నరేందర్ గౌడ్ మంగళవారం మృతుని భార్య అమృతకు 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ధైర్యం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ బర్ల శంకర్, ఎడ్ల అశోక్, బూడిద బాల్‌రాజ్,బీఆర్ఎస్ నాయకులు బుడ్డోళ్ల సుధాకర్ గౌడ్, ఎంట్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేఖ విధానాలను పారదోలండి

**– మే డేను ఘనంగా జరుపుకుందాం**

**– కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్**



పరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేఖ విదానాలను వ్యతిరే కించడంతో పాటు, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేసి సాదించికుందామని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం విడుదల ప్రకటనలో కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పుచేస్తూ , ప్రభుత్వ రంగ సంస్థలను పైవేటు పరం చేస్తుందని పేర్కోన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కట్టు బానిసలుగా మార్చి యాజమాన్యాలకు లాబాలు చేకూర్చే ప్రయత్నాలను ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు శాశ్వత కార్మికులను తొలగించి రోజువారి కార్మికులుగా పనిచేయించుకుంటున్నాయన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా పోరాడి హక్కులను సాదించుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేఖంగా నాలుగు లేబర్‌కోడ్‌లను వారిని బానిసలను చేయాలని చూస్తుందని అవి అమలైతే కార్మికులకు గడ్డుకాలం వస్తుందని పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్‌లను రద్దు చేయడం కోసం ఈ నెల 20 న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. సంఘాల ఏజెండాలు,జెండాలు ఎన్ని ఉన్నా అందరి ఆలోచన కార్మిక సంక్షేమమేనని అందుకే ఈ మేడే స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా పోరాటాలకు సిద్దమవుదామమని పిలుపునిచ్చారు.

## నాగారంలో నేడు వాజపేయ్ శత జయంతి ఉత్సవాలు

**హాజరుకానున్న ఎంపీలు ఈటెల ,కొండా**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 29): భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నాగారం గ్రామం కుండె వెంకటేష్ ఫామ్ హౌస్ నిర్వహించనున్నట్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాజపేయ్ శత జయంతి ఉత్సవాలకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేవెళ్ల ఎం పి కొండవిశ్వర్ రెడ్డితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, కార్యక్రమ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, పాపయ్య గౌడ్,కడారి జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, అయిళ్ల యాదయ్య గౌడ్, దేశ్యనాయక్‌లు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమం నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభవుతుందని తెలిపారు.

## టిడిపి సభ్యత్వ కార్డుల అందజేత

**★ టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి**



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) : మండలంలోని నోముల గ్రామంలో టిడిపి సభ్యత్వ కార్డులను నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి మంగళవారం ఆ పార్టీ కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ. 5లక్షల భీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు మంగళారం యాదయ్య, తెలుగు యువత అద్యక్షుడు చిత్రం గాలయ్య, సీనియర్ నాయకులు మంగళారం రాములు, నల్ల రాములు, మంగళారం శంకర్, నాయకులు బండారి మహేష్, మంగళారం పద్మ, మంగళారం విజయ, దండు భాలయ్య, చింతకింది యాదగిరి, ఐతరాజు బాలయ్య, చింతకింది రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ఆమనగల్లు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి విచ్చేసే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ తాళ్ల రవీందర్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో మంచినీరు, వీధి దీపాలు లేక, విద్యుత్ సమస్యలతో ధాన్యం విక్రయానికి విచ్చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించి రైతుల ఇబ్బందులు తొలగించాలని కమిషనర్ కి ఇచ్చిన వినతిపత్రంలో ఆయన కోరారు.

## 28వ 29వ డివిజన్లో జై బాబు... జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 29): కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గాంధీనగర్లోని 28వ 29వ డివిజన్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ 28వ 29వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముఖ్య ఉద్దేశం ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా వివరిస్తూ కరపత్రాలు చేసే విధానాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జైహింద్, అమృత నాయుడు, అరుణ్ జ్యోతి, పుట్టగల జగన్, పుట్టగళ్ల భాస్కర్ కుమార్, గట్టు బాలకృష్ణ, మహేశ్వర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, సామ వరుణ్, కొల్లూరు వంశీ, అరుణ, నందిని, అన్నపూర్ణ, బాబ్జి, కృష్ణ కాలనీవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో దొంగల బీభత్సం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో దొంగలు రెచ్చి పోయారు. ఒకే సారి నాలుగు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. వివరాల ప్రకారం.. హైదర్‌షాకోట్, శాంతినగర్‌లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలు అపహరించుకెళ్లారు. పట్నం రమేష్ ఇంట్లో తులం, బంగారం ఆభరణాలను దొంగలు చోరీ చేశారు. చంద్రారెడ్డి ఇంట్లోని 2 బంగారు ఉంగరాలు, 2 చెవిదిద్దులు, వెండి చైన్ చోరీ, పెళ్లికి వెళ్లిన బిక్కు రాజేష్ ఇల్లు గుల్ల చేశారు. రాజేష్ ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళ సూత్రాలను దొంగలు కాజేశారు. కోమలి ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు నగల్ని కాజేసి దొంగలు ఉడాయించారు. గమనించి బాధితులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇద్దరు చిన్నారులు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, వెంకటాపూర్ లో నివసిస్తున్న ఇద్దరు బాలలు మహమ్మద్ గౌస్ (11), మహమ్మద్ సమీర్ (9) అన్నదమ్ములు. ఈనెల 27న ఇంటి నుండి బయటికి ఆడుకోవడానికి వెళ్లి, ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఫలితం లేకపోవడంతో బాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరి బాలుల గురించి ఎవరికైనా సమాచారం ఉంటే బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. లేదా 8712662366, 8712662677 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

# ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోని ముందుకుసాగాలి

## - ప్రియదర్శిని రైజ్ టు లీడ్-2025 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) :** మహిళలు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకోని ధైర్యంగా ముందుకుసాగాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటీ, కొర్రెములలోని చెరుకుబాలయ్య గార్డెన్ లో మంగళవారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రియదర్శిని రైజ్ టు లీడ్ -2025 కార్యక్రమానికి ఆమె ముఖ్యఅథితిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతం ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు 9 శాతమే ఉన్నారని. దీన్ని 43 శాతానికి పెంచాలన్నారు. మగవారికి ధీటుగా ఎన్నో వృత్తుల్లో మహిళలు పోటీ పడుతున్నారన్నారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే చిన్నచూపు చూస్తారనే భావన నుండి బయటపడాలన్నారు. తాను కొంత కాలం న్యాయవాద వృత్తిలో కొనసాగానని, ఆ వృత్తితో పరిమిత పరిధిలో పనిచేయాల్సి వచ్చేదన్నారు. రాజకీయల్లోకి వస్తే విస్తృత పరిధిలో పనిచేసే అవకాశం ఉంటుందని, అందుకే రాజకీయ రంగ ప్రవేశం చేసి 20 ఏళ్లకు మంత్రి స్థాయికి ఎదిగానన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా రాజకీయంగా ఎదుగాలని కోరారు. ప్రపంచంలో మహిళా శక్తిని మించినది లేదన్నారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆమె ధైర్యంగా ముందుకు సాగి ఎన్నో సహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికి దేశంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిని ఇందిరాగాంధీ పేరు వినిపిస్తుందన్నారు. కేసీఆర్ కు మహిళల పట్ల గౌరవం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుంటే ఓర్వడం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బాలికల చదువు, సంరక్షణ కార్యక్రమాన్ని అమలు చేయడానికి కంటే ప్రచారానికే ఎక్కవ ఖర్చు చేస్తున్నారంటూ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహిళ అభ్యున్నతి కోసం చేసిందేమీ లేదన్నారు. ప్రజలకు మేలు చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిరెడ్డి శివచరణ్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, పట్నం సునీతమహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మహిళలు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క.

# మేడ్చల్ జిల్లాలో ఆరోగ్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీ

## నిబంధనలు ఉల్లంఘించిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్

## "నిబంధనలను కచ్చితంగా పాటించాలి" డా. సీ. ఉమా గౌరీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి ప్రాంతంలో నిబంధనలు పాటించని ఆరోగ్య కేంద్రంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీలో, ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఆక్ట్ (సీఈఏ) ప్రకారం అవసరమైన రిజిస్ట్రేషన్ లేకుండా కార్యకలాపాలు సాగిస్తున్న శ్రీ వర సిద్ధి వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను అధికారులు సీజ్ చేశారు.

ఈ తనిఖీని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిణి డా. సీ. ఉమా గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించగా, మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డా. శోభ రాణి పాల్గొన్నారు. అనంతరం కేంద్రం పై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు.

"నిబంధనలను కచ్చితంగా అమలు చేయిస్తాము" ు డా. సీ. ఉమా గౌరీ

*ప్రశ్న: ఈ తనిఖీల ఉద్దేశం ఏమిటి?*

డా. ఉమా గౌరీ: ఆరోగ్య కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయా అనే అంశాన్ని సమీక్షించడమే లక్ష్యం.

*ప్రశ్న: కేంద్రాన్ని సీజ్ చేసిన ప్రధాన కారణం?*

డా. ఉమా గౌరీ: అవసరమైన రిజిస్ట్రేషన్ లేకుండా కార్యకలాపాలు నిర్వహించడం వల్ల సీజ్ చర్య తీసుకున్నాం.

*ప్రశ్న: ఆరోగ్య శాఖ తదుపరి కార్యాచరణ?*

డా. ఉమా గౌరీ: అన్ని కేంద్రాలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలి. లైసెన్స్ లేకుండా పనిచేసే ఎవరిని అయినా ఉపేక్షించం.

సీఈఏ ప్రకారం కీలక నిబంధనలు

ఆరోగ్య ఎస్టాబ్లిష్‌మెంట్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలి.

అనుమతులు, మౌలిక సదుపాయాలు తప్పనిసరి.

నిబంధనలు ఉల్లంఘించితే కేంద్రం సీజ్ చేయవచ్చు.

ప్రజలకు సూచన

వైద్య సేవల కోసం గుర్తింపు పొందిన కేంద్రాలనే ఎంచుకోండి.

కేంద్రం నకిలీగా అనిపించినపుడు ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి.

రిజిస్ట్రేషన్ ధృవపత్రాలు పరిశీలించడాన్ని అలవాటుగా మార్చుకోండి.



ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సీజ్ చేస్తున్న డిఎం హెచ్ ఓ డా.సీ.ఉమా గౌరీ



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.సీ.ఉమా గౌరీ

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

▶▶ జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ▶▶ మన్నెగూడలో డిసిసిబి బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే టి ఆర్ఆర్



పూడూర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 29)॰ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజకీయాలలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. దేశ అత్యున్నత పదవులు ఉప ప్రధానిగా, వివిధ శాఖల మంత్రిగా అత్యున్నత పదవులను అధిరోహించాలని తెలిపారు.భారత స్వాతంత్రోద్యమంలో గాంధీతో పాటు ఉద్యమాలు చేసి జైలు జీవితాన్ని అనుభవించారని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం చట్టసభలలో తనదైన శైలిలో వ్యవహరించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుంచి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. విగ్రహ దాత మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డిని అభినందించి సన్మానించారు. అనంతరం మన్నెగూడ సెంటర్ డిసిసిబి బ్యాంకును డిసిసిబి చైర్మన్ కొత్తకుర్వ సత్తయ్య తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్,డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, కుల్కచర్ల పిఏసిహెచ్ చైర్మన్ కనకం మొగలయ్య, నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య,శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ నాయకులు అజీమ్ పటేల్, షకీల్ శ్రీనివాస్ కొండపల్లి రమేష్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులపై అధికారుల ప్రతాపం తగదు

▶▶ అధికారుల తీరు మారకపోతే యాలాల తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం ▶▶ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ▶▶ ఉద్యమకారుడు మొయిజ్ కు అండగా నిలిచిన తాండూరు ఉద్యమకారులు ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలి ▶▶ తాండూర్ ఉద్యమకారుల ఐక్యవేదిక

యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)॰ తాండూరు–హైదరాబాద్ మార్గంలో ఉన్న మాతాశిశు ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద మాత శిశు ఆసుపత్రి ముందు తెలంగాణ ఉద్యమకారుడు చిరు వ్యాపారి మొయిజ్ కు చెందిన హోటల్ షెడ్డును యాలాల తహసిల్దార్ అధికారులు అకస్మాత్తుగా జేసీబీలతో కూల్చివేశారు. కూల్చివేతను అడ్డుకున్న మొయిజ్ ఆయన తల్లి పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ రాష్ట్ర బీసీ సభ్యులు శుభప్రద్ పటేల్ ఉద్యమకారులు మొయిజ్ వారి కుటుంబసభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్బంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... ఉద్యమకారుడు మొయిజ్ పై నిన్న అధికారులు ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. ఆయన తల్లి పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారు అని తెలుసుకొని యాలాల తహసీల్దార్ కు ఫోన్ చేసి మాట్లాడారు ఆయన స్పందించికపోగా వికారాబాద్ అడిషనల్ కలెక్టర్‌కు ఆయనపై జరిగిన ఘటన పై ఫిర్యాదు చేశారు. ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరుగుతే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఉద్యమకారులు పట్ల ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి తగదు, ఇలాంటి ఘటనలు ప్రతిఘటన ఎదుర్కోక



తప్పదు అన్నారు. ఈకార్యక్రమంలో మేధవులు ఉద్యమకారులు పర్యద రామకృష్ణ, కళాకారుడు కేశవులు, పేరోజ్ ఖాన్, భాను, మహేష్, చావుస్ వివిధ కులా సంఘాలు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో జరిగిన రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్...

-తాండూరు సెగ్మెంట్ నుండి అధికంగా తరలి వెళ్లారు -అంచనాలకు మించి జనం వెళ్లారు -బిఆర్ఎస్ పార్టీ నేత నర్సిములు వెల్లడి



తాండూరు, మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):ఓరుగల్లు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ ఇరవై ఐదు వసంతల సభ కు తాండూరు నియోజకవర్గం నుండి పది వేల మందికి పైగా తరలి వెళ్లారు అని తాండూరు టౌన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత పట్లోళ్ల నర్సిములు మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో జనం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు అని అన్నారు. అధికారంలో లేకున్నా అంచనాలకు మించి ప్రజలు తరలి వెళ్లారు అని చెప్పారు. జనం ను చూసి గుండెలు బద్ధలైన కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారు అని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వచ్చిన వ్యతిరేకం తోనే జనం స్వచ్చందంగా వెళ్లారు అని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారు అని అన్నారు. నాడు రామరాజ్యం, నేడు రాక్షస రాజ్యం అంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి వరంగల్ నుండే పతనం ప్రారంభం అవుతుంది అని చెప్పారు. దేశం మొత్తం కెసిఆర్ కోసం ఎదురు చూస్తుంది అని, నెక్స్ట్ అధికారం లోకి బి ఆర్ ఎస్ పార్టీ రానున్నట్లు వెల్లడించారు, మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రజ సమస్య ల సాధన కోసం పోరాటం చేస్తాం అని, లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖతం కానున్నట్లు పట్లో ళ్ల నర్సిములు పేర్కొన్నారు.

## విబిఐటి ప్రతిష్టను దెబ్బతీసేందుకే కుట్ర : ప్రిన్సిపాల్ పివీఎస్ శ్రీనివాస్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 29): విబిఐటి ప్రతిష్టను దెబ్బతీసేందుకే కొందరు ప్రైవేట్ వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొట్టి ఆందోళన చేయించారని ప్రిన్సిపాల్ పివీఎస్ శ్రీనివాస్ వాపోయారు. విబిఐటి కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల ప్రైవేటు ఫోటోలు, వీడియోలు వార్డెన్ తీశారని నిరాధారమైన ఆరోపణలతో విద్యార్థినీ, విద్యార్థులతో ఆందోళన చేయించడం తగదన్నారు.
క్రమశిక్షణకు మారుపేరైన తమ కళాశాల ప్రతిష్టను అప్రతిష్ట పాలుచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర మహిళా కమిషన్ ప్రతినిధులు విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి సంఘటన జరగలేదని తేల్చారని శ్రీనివాస్ తెలిపారు.అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన కోరారు.

# లక్ష్మాపూర్ యువకుల ఐక్యమత్యంతో సమస్యల పరిష్కారం

▶▶ వీధి దీపాల ఏర్పాటు ద్వారా చౌరస్తాకు వెలుగు
▶▶ యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ నేతృత్వంలో స్పందన



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)॰ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ యువకులు ఐక్యంగా ముందుకు వచ్చి గ్రామ సమస్యలను పరిష్కరిస్తుండడం శ్లాఘనీయమని యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ తెలిపారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలానికి చెందిన లక్ష్మాపూర్ ప్రధాన చౌరస్తాలో నూతనంగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా క్యాతం మధు కృష్ణ మాట్లాడుతూ... గత కొన్ని నెలలుగా ప్రధాన చౌరస్తాలో వీధి దీపాలు వెలగక గ్రామస్తులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చి వీధిలైట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. సర్పంచ్ పదవీకాలం ముగియడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేకపోవడంతో యువతే బాధ్యత స్వీకరించినట్లు వెల్లడించారు. వీధిలైట్లు బిగించిన జేఎల్ఎం అంగడి సదానందానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఊరంతా యువత ఐక్యంగా పనిచేస్తే సాధ్యమయ్యే మార్పులలో ఒక ఉదాహరణ మాత్రమే, అని క్యాతం మధు కృష్ణ పేర్కొన్నారు.

# ఉగ్ర దాడులు అమానుషం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)॰ జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి అమానుషమని సీపీఐ నియోజకవర్గ నాయకుడు సురేశ్, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, అంబేద్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్ బాబు అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ, దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మంగళవారం కొడంగల్ లో సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్ర దాడులతో చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనుగడ సాధించ లేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దాడికి పాల్పడిన ఉగ్ర వాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.సాయిలు. షాకీర్, అశ్వాక్, మాసాని వెంకటయ్య, హకీం, బాబ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం : కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలో గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన రజిని కడుపు ఇన్ఫెక్షన్ సమస్య తో బాధపుతూ చికిత్స చేయించుకున్నారు. కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ని సంప్రదించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయించారు. బాధితులకు 42,500 చెక్కును మంజూరు మంజూరైనట్లు కార్పొరేటర్ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. అట్టి చెక్కును మంగళవారం కార్పొరేటర్ చేతుల మీదుగా వాయిదా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద కుటుంబాల ఆరోగ్య భద్రతకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్, యస్వంత్ రాజ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ సక్సెస్ తో కాంగ్రెస్ పార్టీ నేతల్లో గుబులు మొదలైంది




**-వరంగల్ సభకు లక్షలాది మంది జనం**
**-కోట్లాడి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్**
**-దేశం మొత్తం కెసిఆర్ వైపు చూస్తుంది**
**-దగా కోరుపాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు**
**-తాండూరు బి ఆర్ ఎస్ పార్టీ నేతల వెల్లడి**

తాండూరు, మేజర్ న్యూస్(ఏప్రిల్ 29):భారత రాష్ట్ర సమితి పార్టీ ఇరవై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లా ఎల్కతూర్తి లో నిర్వహించిన సభ ఫుల్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నేతల గుండెల్లో గుబులు మొదలైంది అని తాండూరు నియోజకవర్గం కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు వెల్లడించారు.ఈ మేరకు తాండూరు టౌన్ లోని తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో మంగళవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో జిల్లా లైబ్రే రీ మాజీ చెర్మన్ రాజుగౌడ్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు, తాండూరు టౌన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఆయా మండలాల అధ్యక్షులైన శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, సలీం, లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ....బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆధ్వర్యంలో జరిగిన సభ సక్సెస్ జరిగింది అని, ఈ సభకు లక్షలా ది మంది వచ్చారు అని, సభలో లక్ష లాది మంది ఉండగా అదే స్థాయిలో రోడ్ల పైన కూడా నిల్చి ఉన్నారు అని పేర్కొన్నారు.సభకు ఇబ్బందులు కలిగించడానికి దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నెన్నో ఇబ్బందులు కలిగించిన వాటిని అధిగమించి జనం సభ కు చేరుకున్నారు అని అన్నారు. కెసిఆర్ ను చూసేందుకు జనం ఎగబడి వచ్చారు అని అన్నారు. పర్సంటేజీల మంత్రులుగా పేరున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కలు, ఏదేదో విమర్శలు చేయడం విడ్డురంగా ఉంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మా లాంటి సభ లు పెడితే సగం మంది కూడా రారు అని పేర్కొన్నారు. ఏడాదిన్నారా లోపే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం వచ్చింది అని అన్నారు. మంత్రులకు వారి వారి శాఖ లో ఏమి జరుగుతుందో తెలియదు అని, బి ఆర్ ఎస్ పార్టీ సభ గురించి వారికి అవసరమా అని రాజు గౌడ్ ప్రశ్నించారు.ముందు రాష్టంలోని 119 నియోజకవర్గా లలో సభ లు ఏర్పాటు కు పార్టీ సిద్ధంగా ఉంది అని అన్నారు. పెద్దేముల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాలతో సభ కు పెద్ద ఎత్తున జనంను తరలించినట్లు చెప్పారు.తమ స్వార్థం కోసం నిత్యం పార్టీలు మార్చే మంబాపూర్ గ్రామానికి చెందిన ఒక్క కాంగ్రెస్ పార్టీ నేత పెద్దేముల్ మండలం నుండి జనం వెళ్ళలేరు అని అనడం ఆయన మూర?త్వం అని, గతం లో రోహిత్ రెడ్డి దగ్గర చెంచా గిరి చేసి ఇప్పుడు మాట్లాడం ఏమిటీ అని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.యాలాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న వ్యతిరేకం తో సభకు జనం విపరీతంగా వచ్చారు అని అన్నారు.తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సభ కు వెళ్లకుండా దగా కోరు సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజలు స్వచ్చందంగా ముందుకు వచ్చారు అని పేర్కొన్నారు.రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దే అని రెడ్డి వెల్లడించారు.తాండూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ ...తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు అని, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఖతం అయ్యాది అని సలీం అన్నారు.ఈ సమావేశం లో పెద్దేముల్ మండలం మంచాన్ పల్లి గ్రామానికి చెందిన నేత రవి నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్ర సమీపంలోని దేవికి గార్డెన్స్‌లో మంగళవారం కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూ భారాతి చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. వచ్చే నెల జూన్ మొదటి వారం నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి, వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తునున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మకమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని భూ భారతి ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పేరు మార్పులు సైతం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ఎక్కడ కూడా అన్యక్రాంతం కాకుండా ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా కృషి చేస్తుందని అన్నారు. మండలంలోని ఖానపూర్ గ్రామ పరిధిలో సర్వే నం: 256/58లో 78 ఎకరాలలో స్కీల్ యునివర్సిటి ఏర్పాటు చేద్దామని అనేక సందర్భాలలో అధికారులతో కలిసి పర్యవేక్షణ చేసినా ప్రభుత్వ భూమిలో దళితులు, గిరిజనులు వ్యవసాయ చేసుకుంటన్నరని తెలిపారు. యూనివర్శిటీకి సరైన భూమి లేని సందర్భంలో మండలానికి రావలసిన యంగ్ ఇండియా స్కీల్ యునివర్సిటిని ముఖ్యమంత్రి చొరువతో ముచ్చర్లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో ముందుకు సాగుతుందనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా మరికొన్ని ఇళ్ళను మంజూర్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మండలంలోని 68మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కలను పంపిణీ చేసారు. చుక్కాపూర్ గ్రామ సమీఫంలోని కల్కిదోన గోపాలస్వామి దేవాలయానికి సంబందించిన 197ఎకరల భూమిలో నుండి కొందరు అక్రమంగా 61ఎకరాల భూమిని తమపై రిజిస్టేషన్ చేసుకున్నారు. అట్టి భూమిని కాపడాలని మాజీ ఎంపిటీసీ యాదయ్య కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జగదీశ్వర్ , పొల్యుషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, తలకొండపల్లి తహసీల్థార్ నాగార్జున, ఎంపిడిఓ శ్రీకాంత్, ఏఓ రేణుకా చక్రవర్తి, ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్త, చర్ల వెంకట్ రెడ్డి, అజీమ్, శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి, కాడమోని ఇశైలం, రేణురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, రవీందర్, దేవిడ్, మాజీ ఎంపిటీసిలు దాసరి యాదయ్య, జోగు రమేష్, తలకొండపల్లి డిటి సంతోష్, ఆర్.ఐ మంజుల తదితరులు ఉన్నారు.





# చౌదరి గూడెం మండల కేంద్రములోనీ మేన్ రోడ్డు విస్తరణ

**ఎమ్మెల్యే శంకరన్న చొరువా తో శరవేగంగా కొనసాగుతున్న సి సి రోడ్డు పనులు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:29): మండల పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో మంగళవారం నాడు మండల కేంద్రము లో నీ మేన్ బజారులో నీ గొల్ల కెరి నుండి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వరకు వేస్తున్న మని రాజు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే శంకర్ గారు గత పది రోజుల క్రితం గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు సి సి రోడ్డు పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ ఇరుకు రోడ్డుపై డివైడర్ కొరకు వదిలి నా రు. డబల్ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు కాని పనులు ప్రారంభం చేయలేదని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శంకరన్న స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశం మేరకు పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. అమృతం దామోదర్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిం హారెడ్డి. సలీమ్. చంద్రబాబు గౌడ్. మైనారిటీ సెల్ అధ్యక్షుడు హజ అర్ అలీ. నర్సింలు. హోజ్జా. కలీల్. మరియు ముఖ్యనాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ఖచ్చితమైన పరిశీలన జరపండి

**-అదనపు కలెక్టర్ రాధిక గుప్తా -గిర్మాపూర్, మేడ్చల్ గ్రామాల్లో ఇండ్ల ధృవీకరణపై అధికారులకు ఆదేశాలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 29):ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అర్హుల ఎంపిక ప్రక్రియను నిష్పక్షపాతంగా, సక్రమంగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె గిర్మాపూర్, మేడ్చల్ గ్రామాల్లో ఇళ్ల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ధృవీకరణ అంశాల జాబితాను ప్రతి ఒక్క అధికారుడు జాగ్రత్తగా పరిశీలించాలి. ఒక్క అభ్యర్థిపై కూడా తప్పుడు సమాచారం ఆధారంగా అర్హత కేటాయింపు జరగకూడదు," అని స్పష్టం చేశారు.డంపింగ్ యార్డ్ పరిస్థితిని సమీక్ష ఆ తర్వాత అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గాగిల్లాపూర్ తండాలోని రాంకీ డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలో వెలువడే చెత్తను ప్రాసెసింగ్ చేయాలంటూ సంబంధిత శాఖలకు తగు సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : మండల కేంద్రానికి చెందిన భాషమోని మల్లేష్, నూకం బాలమ్మ, చింతకుంట్ల పెద్దయ్య కుమారుడు రాజు మృతి చెందడం జరిగింది. గ్రామ నాయకుల ద్వారా మృతుల విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండ పల్లి మాజీ జడ్పిటీసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు మృతుల కుటంబాలకు 3వేల రూపాయలు ఆర్థిక సాయం అంజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు కోటేశ్వర్, రవికుమార్, దశరథ, తుమ్మ రమేష్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అంజయ్య, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కో ఆప్షన్ యాదయ్య, రాజు రెడ్డి, పోతుంటే మల్లేష్, కృష్ణ, నర్సాజీ, గణేష్, పెంటయ్య, ,వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లులేని పేద వారిని ఇందిరమ్మ ఇండ్ల కోసం గుర్తించండి

## స్పెషల్ సెక్రెటరి హౌసింగ్ డిపాట్ మెంట్ గౌతమ్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 29): ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల కోసం గుర్తించాలని స్పెషల్ సెక్రెటరీ హౌసింగ్ డిపాట్‌మెంట్ వివి గౌతమ్ అన్నారు.మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీ 8వ10వార్డుల్లో మహేశ్వరం మండలంలోని సిరిగిరి పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపికను, ఇంత వరకు సేకరించిన లబ్దిదారుల వివరాలు ఇంటిఇంటికి తిరిగి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడం జరిగినది. పరిశీలనలో లబ్దిదారుల కుటుంబ ప్రస్తుత నివాస స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులు లబ్దిదారుల ఎంపిక వివరాల గురించి తెలుసుకున్నారు. లబ్దిదారులతో మాట్లాడుతూ నిజమైన లబ్దిదారులని ఇంటి దగ్గరే అధికారులు వచ్చి వాళ్ళ వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సర్వే చేసి ప్రభుత్వానికి జిల్లాకి మంచి పేరు తీసుక రావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధరావత్ చంప్లా నాయక్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ ధరావత్ చంప్లా, శ్రీమతి o.వాణి తుక్కుగూడ కమిషనర్ వాణి, తహశీల్దార్ సైదులు,ఎంపీడీవో శైలజ రెడ్డి,రామ్ ప్రసాద్ మున్సిపల్ వెరిఫికేషన్ ఆఫీసర్ రామ్ ప్రసాద్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ 18వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

### – మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ అన్నారు. బీజేఎంసీ 18 వ వార్డు ధాత్రి కాలనీ, ఓంనగర్ కాలనీలలో హెచ్‌ఎండీఏ నుంచి రోడ్లు వేయించారు. రోడ్డు వేశాక వాటర్ లైన్ లీకేజీల గురించి జలమండలి వారు రోడ్లు పగలగొట్టి వాటర్ లైన్లు జాయింట్ చేయించారు. ఈ సందర్భంగా గోకరి సురేష్‌గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ట్యాంక్ బండ్ పై శ్రీ శ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీరశైవ సమాజం సికింద్రాబాద్ నిరంజనాయస్వామి పంచ్ మట్ రాణిగంజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవంను నేడు ట్యాంక్ బండ్ పైన ఉన్న బసవేశ్వర విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు వీరశైవ సమాజము అధ్యక్షులు మాడపు వీర మల్లేష్, ఉపాధ్యక్షులు ఐద్రి ఈశ్వరప్ప, కార్యదర్శి కోట గుండప్ప, సహాయ కార్యదర్శి వేపూరి రాజేశ్వర్, కోశాధికారి తంగడిపల్లి లింగములు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూజా కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం హాజరు కానున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చిన్న వీరప్ప, బీసప్ప, ప్రవీణ్ కుమార్, గౌరీ శంకర్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

### ★మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. తెలంగాణ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం మంగళవారం కందుకూరు మండలం దెబ్బడగూడలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ... జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడి ప్రభుత్వ విధానాలను వివరించారు. రాహుల్ గాంధీ భారత్ జోడ యాత్ర ద్వారా దేశ ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, నాయకులు సులేమాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురేందర్, యుగేందర్ గౌడ్, సరికొండ జగన్, సయ్యద్ అజీజ్, కత్తుల వెంక టేష్, బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి, వెంకట్‌రెడ్డి,జంగయ్య,సురేందర్‌రెడ్డి, ప్రభాకర్,జగదీష్, కృష్ణ, గాదె కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ ఆటిజం అవేరేనెస్ దినోత్సవం ఏప్రిల్ 2 సందర్భంగా లివికలాంగుల చట్టాల అమలు – అనుభవాలు మరియు మానసిక వికలాంగుల సమస్యలు – ప్రభుత్వం చేయాల్సిన కృషిలి అనే అంశం పై రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ రాజేందర్ కుమార్ ఇంచార్జి వి సుబ్రహ్మణ్యం,ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిదర్ శర్మ మాట్లాడుతూ వికలాంగులు పోరాడి అనేక చట్టాలను సాధించుకున్నరని తెలిపారు. వికలాంగులను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి, సమాజంలో భాగస్వామ్యం కల్పించేందు చట్టాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వికలాంగులకు ఆయుధం లాంటిదని తెలిపారు.విద్య, ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలని చట్టంలో ఉన్నదని అన్నారు. వికలాంగులపై జరుగుతున్న వివక్షత, వేధింపులు, అవమానాల నుండి రక్షణ కల్పిస్తుందని అన్నారు. 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులోకి రావడం వలన మానసిక వికలాంగులకు భరోసా దొరికిందని అన్నారు. ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుదితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ మరియు నేషనల్ పాలసీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. నేషనల్ ట్రస్ట్ ఆటిజం, బుద్ధిమంద్యత, సెరిబ్రాల్ పాల్సి, బహుళ వైకల్యం కల్గిన వారికి రక్షణ కల్పిస్తుందని అన్నారు. చదువు కోవడం వలనే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తాయని అన్నారు.ఆటిజం రుగ్మాత కలిగిన వారు సాధారణ ప్రజలతో కలిసిమెలిసి ఉండాలేరని అన్నారు. మెదడు ఎదుగుదలలో వస్తున్న మార్పులే ఆటిజం రుగ్మాత పెరుగుదలకు కారణం అవుతున్నాయని అన్నారు.భాషా, సంభాషణ, మానసిక సమస్యలు ఎదురుకుంటారని అన్నారు. సంస్థ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వికలాంగుల చట్టాలలో మార్పులు చేయాలని, చట్టాలను సవరించేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశంలో ఆటిజంతో బాధపడే చిన్నారుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్, ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనల ప్రకారం 9ఏండ్లలోపు వయస్సు ఉన్న వారిలో 1.5శాతం మంది ఆటిజంతో బాధపడుతున్నారని తెలిపారు. తెలంగాణాలో 9ఏండ్లలోపు వయస్సు ఉన్న పిల్లలు 60లక్షల మంది ఉన్నారని, వారిలో ఆటిజం ఉన్న పిల్లలు 90,000మంది వరకు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆటిజం ను వైకల్యంగా గుర్తించడం జరిగిందని తెలిపారు 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం విద్య, ఉపాధి అవకాశాలతో పాటు పునరావాస సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆటిజం తగ్గించేందుకు పని చేస్తున్న సంస్థలకు పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆటిజం రుగ్మాథ కలిగిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఆటిజం, మానసిక వైకల్యం కలిగిన వారికి 5లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వమే ఆటిజం, మానసిక వైకల్యం కలిగిన వారికి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.2017మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ ప్రకారం మానసిక వికలాంగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హోమ్ నిర్మించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వమే మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ స్కూల్స్, చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పీచ్, హియరింగ్, ఆటిజం థెరపి కేంద్రాల నిర్వహణ కోసం నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎలాంటి నిబంధనలు అందుబాటులో లేవని, దీని వలన సెంటర్స్ నిర్వాహకులు అనుమతులు లేకుండానే థెరపి కేంద్రాలను నడుపుతున్నారని అన్నారు. క్వాలిఫైడ్ థెరపిస్టులు ఉండడం లేదని అన్నారు.

%పీ=ఐ% రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ మాట్లాడుతూలి రోహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు ఉల్లంగిస్తూ యాదేచ్చగా సెంటర్స్ నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేని థెరపి కేంద్రాలను మూసి వేయాలని డిమాండ్ చేశారు.స్పెషల్ స్కూల్స్, ఆటిజం, చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పీచ్, హియరింగ్ కేంద్రాలల్లో ఫీజులను నియంత్రిస్తూ ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుండి అనుమతి లేకుండానే హైదరాబాద్ నగరంలో వందలాది సెంటర్స్ నడుస్తున్నాయని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకుని క్లినిక్స్ నడపడం జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సంస్థ కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటేష్, సి సాయమ్మ, జె రాజు మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బస్సులో వికలాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యశోధ, ఉపేందర్, స్వామి, సహాయకార్యదర్శులు గంగాధర్, లింగన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, కవిత,భాగ్యలక్ష్మి, చంద్రమోహన్, బాలయ్య, శశికల, భుజంగరెడ్డి, మల్లేష్, ప్రభుస్వామి,శేఖర్ గౌడ్, కుర్మయ్య, పాముకుంట్ల చందు, లలిత, గౌతమ్, యాదయ్య రాష్ట్ర నాయకులు మంగమ్మ, ఉషా, రాజు,జంగయ్య, రమేష్ లతో పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'ఇన్నొవేషన్ సెంటర్' తో ఏబీసీ ఫిట్‌నెస్ ముందడుగు

AB FITNESS

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఫిట్‌నెస్ టెక్నాలజీ రంగంలో సుపరిచితమైన సంస్థ 'ఏబీసీ ఫిట్‌నెస్' తాజాగా హైదరాబాద్ నగరంలో తన 'ఇన్నొవేషన్ సెంటర్'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇది సంస్థకు గ్లోబల్ స్థాయిలో ఒక కీలక ముందడుగుగా నిలిచనుందని వెల్లడించారు.ఈ కేంద్రం ద్వారా సంస్థ ఉత్పత్తుల రూపకల్పన, సాఫ్ట్‌వేర్ అభివృద్ధిపై దృష్టి సారించనుంది. మొదటి ఏడాదిలోనే 200 టెక్నాలజీ ఉద్యోగాలను సృష్టించనుంది. ప్రోగ్రామింగ్, వెబ్, మొబైల్ ఫ్రేమ్‌వర్క్‌లలో నైపుణ్యం కలిగిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ఇది గొప్ప అవకాశంగా నిలవనుంది.ఈ సందర్భంగా ఏబీసీ ఫిట్‌నెస్ సీఈఓ బిల్ డేవిస్ మాట్లాడుతూ, "హైదరాబాద్ వృద్ధి చెందుతున్న టెక్నాలజీ కేంద్రంగా మారింది. ఇక్కడి ప్రతిభావంతుల సామర్థ్యం, జీవం నిండిన పరిసరాలు మా ఇన్నొవేషన్‌కు బలంగా నిలుస్తాయి. తద్వారా మేం ఏఐ ఆధారిత ఫీచర్లను మరింత వేగంగా అభివృద్ధి చేయగలుగుతాం. గ్లోబల్ మార్కెట్లో మాకు ఉన్న స్థానం మరింత బలపడుతుంది" అని తెలిపారు.దేశీయంగా టెక్నాలజీ రంగానికి కేంద్రబిందువైన హైదరాబాద్‌లో ఇలాంటి పెట్టుబడులు వెల్లువెత్తడం గమనార్హం. టెక్ రంగ అభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల పెరుగుదలకు ఇది చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది.